# పండగ వచ్చింది

-ఎ. అన్నపూర్ణ

'శుభ నుంచి ఉత్తరం వచ్చిందండీ... చెప్పింది హేమ.

'ఉగాదికి వస్తున్నట్టు రాసిందా?' అన్నాడు గిరిధర్.

'ఇదిగో మీరే చదవండి...' చేతికిచ్చింది హేమ.

'గిరీ నువ్వు ఉగాదికి బావనీ, నన్నూ రమ్మని రాసిన ఉత్తరం అందింది. క్రితంసారి నేను వచ్చినప్పుడు నీ కూతురు అపరంజిని నా కోడలిగా చేసుకుంటానని అడిగితే, అప్పుడే తొందరేమిటక్కా అంటూ వాయిదా వేశావు. ఈసారి ఆ విషయం నిర్ధారణ చేసి తీరాల్సిందే! అందుకు ఒప్పుకుంటేనే నేను నీ ఇంటికి వస్తాను. లేదంటే ఇక నీతో ఎలాటి బంధుత్వమూ వుండదు.'

శుభ

గిరి ఉత్తరాన్ని మడిచిపెట్టి, హేమకి అందించాడు.

'అక్క మొండిపట్టు పడుతోంది. ఏం చేద్దాం హేమా..!' అన్నాడు.

'నేను ఏం చెప్పగలనండీ. పెళ్లి విషయం వదిన గారు సీరియస్‌గానే తీసుకున్నారు. అయితే మీ అభిప్రాయాన్ని ఏనాటికైనా స్పష్టంగా చెప్పి తీరాలి కదా! ఫోన్ చేసి చూడండి. రఘురాం అన్నయ్యతోకూడా ఈ విషయం చెప్పండి. ఆయన ఏం సలహా ఇస్తారో చూడండి' అంది హేమ.

వెంటనే శుభకి ఫోన్ చేశాడు గిరి.

రఘురాం ఫోన్ లిఫ్ట్ చేశాడు. కాని, శుభ అక్కడే వుండటంతో ఆమెకు అందించాడు.

'ఎవరూ గిరా? నా ఉత్తరం అందిందా?' అడిగింది శుభ.

'అందిందే అక్కా! నువ్వు పెట్టిన కండిషన్ బాగులేదే. పెళ్లికీ-నువ్వు రావడానికీ సంబంధం లేదు. నీ పుట్టింటికి ఎప్పుడూ ఆడబిడ్డగా వచ్చి, పసుపు కుంకుమలు తీసుకెళ్ళు. ప్రతి సంవత్సరం జరుపుకునే ఆనవాయితీని మార్పు చేయకు' అన్నాడు గిరి సౌమ్యంగా.

'పండగలు, ఆనవాయితీలకేంలే! ఎక్కడికీ పోవు. నాకు కావలసింది అసలైన సమాధానం. చెప్పు. నా కొడుక్కి, నీ కూతుర్ని ఇస్తావా లేదా? ఖచ్చితంగా చెప్పు! అటో ఇటో తేల్చుకోవాలన్నట్టు అడిగింది శుభ.

'నువ్వలా పట్టుబట్టకు శుభా! పిల్లలు ఇష్టపడాలి. మేనరికం అంటే మంచిది కాదని అపరంజి అభిప్రాయం. డాక్టర్స్ కూడా బ్లడ్ రిలేషన్ మంచిది కాదు అంటున్నారు. అన్నీ తెలిసినదానివి. చదువుకున్న దానివీ అయివుండి ఇంతలా...'

'ఒరేయ్! నాకు తెల్సురా... హేమకి ఇష్టంలేదు. దాని మాట జవదాటను.. అని చెప్పకుండా, ఇలా డొంకతిరుగుడుగా మాట్లాడుతున్నావ్. ఏం నా కొడుక్కి ఏం తక్కువని, నీ కూతురు వద్దంటుంది? చిన్నప్పట్నించీ తెలిసినవాడు. ఇద్దరూ కలసి ఆడుకున్నారు. నా కొడుకు బుద్ధిమంతుడు. నేను చెప్పినట్టు విని, పెళ్లిచేసుకుంటానని అన్నాడు. నీ కూతురి పెంపకం అలా ఏడ్చిందన్న మాట. అంతా మరదలి ప్రభావం.. సరే! ఇక నీకు అక్కంటూ వుండదు. నన్నెప్పుడూ పండగకి పిలవకు. ఇక నీ మొహం చూడదల్చుకోలేదు' అంటూ టక్కున ఫోన్ పెట్టేసింది శుభ.

హేమకి అంతా అర్థం అయింది. భర్త వైపు నిస్సహాయంగా చూసింది.

'అక్కకి ఆవేశమే తప్ప ఆలోచన లేదు. ఎంతసేపూ తన ధోరణే కానీ మంచీ-చెడూ ఆలోచించదు' అన్నాడు గిరి.

'మీరు ఒకసారి అన్నయ్య గారిని కలిసి సలహా అడగండి. వదిన గారికి మీరు, మీకు ఆవిడా తప్ప ఏవంత పదిమంది వున్నారు! మీ ఇద్దరి బంధం తెగిపోకుండా వుండాలి. ఆవిడ కోపం తగ్గే మార్గం ఆలోచించండి' అంది హేమ.

❖ ❖ ❖

రఘురాంని కలిసి మాట్లాడి, అక్కని దగ్గరుండి స్వయంగా పండగకి తీసుకువచ్చాడు గిరి. పండగ భోజనాలు చేసి కబుర్లలో పడ్డారు.

'పిల్లలిద్దరూ వస్తే ఇంకా సందడిగా వుండేది. వాళ్ళు చేసేది విదేశాలకు ఔట్‌సోర్సింగ్ జాబ్స్ అయిపోయాయి' అన్నాడు రఘు.

'అవును బావా! వాళ్లు ఇంట్లో వున్నరోజే పండగ అనుకోవాలి' అన్నాడు గిరి.

'ఆ... ఇప్పుడు చెప్పు. పెళ్లికి ఒప్పుకుని మమ్మల్ని

తమ్ముడు ఏమంటాడో చూద్దాం అనుకుంది.

'బావా! ఇది మరీ అన్యాయం. పది లక్షలు కట్నం ఇచ్చి, రెండు లక్షలు అక్కకి లాంఛనాలిచ్చి, మూడు లక్షలతో పెళ్లిచేసి, మరో అయిదు లక్షలతో అల్లుడి ముద్దు ముచ్చటా తీర్చి.. నేనేమయినా లక్ష్మీ మిట్టల్ కొడుకునా? వేళాకోళానికి అయినా లిమిట్ వుండాలి. మరోమాట చెప్పు' అన్నాడు గిరి.

'అవునండీ.. మీరెంత కోటీశ్వరులయినా తమ్ముణ్ణి ఇలా అడగటం న్యాయం కాదు' అంది శుభ కంగారుగా.

'నువ్వూరుకో శుభా! నీ ముద్దు ముచ్చట్లు తీర్చడానికి సిద్ధమయ్యాడు నీ తమ్ముడు. మరి నా బావమరిది నాకెందుకు తీర్చడట? నా మాటకి తిరుగులేదు. పది లక్షలకి పదిపైసలు తగ్గడానికి వీల్లేదు. అదేదో తొందరగా తేల్చుకోండి మీ అక్కా తమ్ముళ్ళు. కావాలంటే నీ లాంఛనాలు తగ్గించుకున్నా, పూర్తిగా మానుకున్నా నాకు అభ్యంతరం లేదు.'

'అంతేనా బావా?'

'అక్షరాలా అంతే'

'ఏమండీ... ప్లీజ్, మరోసారి ఆలోచించండీ...'

'శుభా! నాతో ఇంటి దగ్గర బయలుదేరే ముందు ఏమన్నావో గుర్తుందా?'

'గుర్తులేకేం. మీరు కట్నం అడుగుతానన్నారు. మీ తమ్ముడు ఇచ్చుకోగలడా అన్నారు. ఇచ్చుకోలేనంత బికారి కాదని నేనన్నాను. అయితే మీరు 'పది లక్షలు' అనే అంకె గురించి అస్సలు నాతో చెప్పలేదు కదండీ...'

'బాగుంది. మళ్లీ మొదటికి వచ్చావు. గిరికి ఒక్కగానొక్క కూతురు. సాఫ్ట్‌వేర్ ఇంజనీరు. నెలకి లక్షా ఏభైవేలు జీతం. ఇప్పటికి నీ లాంఛనాల డబ్బు సేవ్ చేసే వుంటుంది. గిరికి మీ నాన్నగారిచ్చిన కొబ్బరి తోటా, ఇల్లు, హేమకి పుట్టింటి వారిచ్చిన ఆస్తీ అన్నీ కలిపితే భేషుగ్గా పది లక్షలు కట్నం ఇవ్వచ్చు. శుభా, నువ్వే మీ తమ్ముడింటికి వచ్చి, సిడి తిరగేస్తున్నావ్. బట్, అయామ్ నాట్ ఛేంజింగ్ మై ఒపీనియన్. దట్సాల్' అన్నాడు రఘు మొండిగా.

'అయితే బావా నాకున్నవన్నీ అమ్మేసుకుని నువ్వడిగిన కట్నం ఇచ్చి, నేనెలా బతకాలి? నువ్వదే మాట మీద వుంటే, మరి నేను తూగలేను. నేను మీ సంబంధం డ్రాప్ చేసుకుంటున్నాను' అంతకంటే ఖచ్చితంగా అన్నాడు గిరి.

'ఒరేయ్ తమ్ముడూ, నోరు జారకురా. నా లాంఛనాలు వదులుకుంటాను. పెళ్లి కూడా నీ ఇష్టం వచ్చినట్టు చెయ్. మీ బావ అడిగిన పదికి సెటిల్ చేసేసుకుందాం. అపరంజిని నా కోడల్ని చెయ్‌రా' దీనంగా అంది శుభ.

'అక్కా! నీకు తమ్ముణ్ణి కనుక జాలిపడ్డావ్. కానీ బావగారికి జాలేది. ఆయన పది పైసలు కూడా తగ్గితే వూరుకోరు. అక్కా! నేను నీకు తమ్ముణ్ణి కావడం నా దురదృష్టం అనుకో. మా సంబంధం తప్పిపోవడం అదృష్టం అని బావగారు అనుకోవచ్చు. ఏం చేయను. ఏది నిజమో ఆయనతో నువ్వే చెప్పు' మోచేతిని నుదుటి మీద చేర్చి దీనంగా అన్నాడు గిరి.

'పదవే శుభా! ఇంకా ఇక్కడెందుకు. అక్కడ పాతిక లక్షల విజయవాడ సంబంధం కాదని, తమ్ముడో, రక్త సంబంధమో అంటూ నా ప్రాణం తీశావ్. సరదా తీరిందిగా... పద' అన్నాడు కోపంగా రఘు.

'అయ్యో! అన్నయ్యగారికి కోపం వచ్చిందండీ.. వెళ్లిపోతున్నారు. పోనీ ఆయన అడిగినట్టే, అన్నీ అమ్ముకుని ఇద్దామండీ.. చెప్పండీ.. వెళ్లొద్దని చెప్పండీ...' అంది హేమ.

'నేను నిస్సహాయుణ్ణి హేమా. నన్ను క్షమించు...' అన్నాడు గిరి.

'ఇలా జరుగుతుందని అనుకోలేదురా గిరీ! మీ బావ ఇంత కర్కోటకులు అనుకోలేదు. అపరంజికి మా కంటే మంచి సంబంధం కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను, వెళతాను' అంది శుభ.

'అక్కా... ఇంక నువ్వు నా ఇంటికి రావా? ఇదే చివరి చూపా? ఇక నాకు ఎవరూ లేరా..?' అన్నాడు బాధగా గిరి.

## చేదే.. ఉగాది..!

మానవుని- మనస్సులోని- చెడును,
ఛేదించేది "ఉగాది"..!
మానవునికి రుచులు కాదు,
అభిరుచులు ముఖ్యం
ఉగాది రుచులు ఆరు
మానవుని అభ్యున్నతిని అడ్డేవీ ఆరు
ఈర్ష్య, ద్వేషం, అసూయ, అహంకారం,
పగ, ప్రతీకారం,
విచ్ఛిన్నం... చేసేవి రుచులు
సుస్థిరం చేసేవి అభిరుచులు.

–అనంత ప్రభాకర్‌దత్తు

తమ్ముడు ఏమంటాడో చూద్దాం అనుకుంది.

'బావా! ఇది మరీ అన్యాయం. పది లక్షలు కట్నం ఇచ్చి, రెండు లక్షలు అక్కకి లాంఛనాలిచ్చి, మూడు లక్షలతో పెళ్లిచేసి, మరో అయిదు లక్షలతో అల్లుడి ముద్దు ముచ్చటా తీర్చి.. నేనేమయినా లక్ష్మీ మిట్టల్ కొడుకునా? వేళాకోళానికి అయినా లిమిట్ వుండాలి. మరోమాట చెప్పు' అన్నాడు గిరి.

'అవునండీ.. మీరెంత కోటీశ్వరులయినా తమ్ముణ్ణి ఇలా అడగటం న్యాయం కాదు' అంది శుభ కంగారుగా.

'నువ్వూరుకో శుభా! నీ ముద్దు ముచ్చట్లు తీర్చడానికి సిద్ధమయ్యాడు నీ తమ్ముడు. మరి నా బావమరిది నాకెందుకు తీర్చడట? నా మాటకి తిరుగులేదు. పది లక్షలకి పదిపైసలు తగ్గడానికి వీల్లేదు. అదేదో తొందరగా తేల్చుకోండి మీ అక్కా తమ్ముళ్ళు. కావాలంటే నీ లాంఛనాలు తగ్గించుకున్నా, పూర్తిగా మానుకున్నా నాకు అభ్యంతరం లేదు.'

'అంతేనా బావా?'

'అక్షరాలా అంతే'

'ఏమండీ... ప్లీజ్, మరోసారి ఆలోచించండీ...'

'శుభా! నాతో ఇంటి దగ్గర బయలుదేరే ముందు ఏమన్నావో గుర్తుందా?'

'గుర్తులేకేం. మీరు కట్నం అడుగుతానన్నారు. మీ తమ్ముడు ఇచ్చుకోగలడా అన్నారు. ఇచ్చుకోలేనంత బికారి కాదని నేనన్నాను. అయితే మీరు 'పది లక్షలు' అనే అంకె గురించి అస్సలు నాతో చెప్పలేదు కదండీ...'

'బాగుంది. మళ్లీ మొదటికి వచ్చావు. గిరికి ఒక్కగానొక్క కూతురు. సాఫ్ట్‌వేర్ ఇంజనీరు. నెలకి లక్షా ఏభైవేలు జీతం. ఇప్పటికి నీ లాంఛనాల డబ్బు సేవ్ చేసే వుంటుంది. గిరికి మీ నాన్నగారిచ్చిన కొబ్బరి తోటా, ఇల్లు, హేమకి పుట్టింటి వారిచ్చిన ఆస్తీ అన్నీ కలిపితే భేషుగ్గా పది లక్షలు కట్నం ఇవ్వచ్చు. శుభా, నువ్వే మీ తమ్ముడింటికి వచ్చి, సిడి తిరగేస్తున్నావ్. బట్, అయామ్ నాట్ ఛేంజింగ్ మై ఒపీనియన్. దట్సాల్' అన్నాడు రఘు మొండిగా.

'అయితే బావా నాకున్నవన్నీ అమ్మేసుకుని నువ్వడిగిన కట్నం ఇచ్చి, నేనెలా బతకాలి? నువ్వదే మాట మీద వుంటే, మరి నేను తూగలేను. నేను మీ సంబంధం డ్రాప్ చేసుకుంటున్నాను' అంతకంటే ఖచ్చితంగా అన్నాడు గిరి.

'ఒరేయ్ తమ్ముడూ, నోరు జారకురా. నా లాంఛనాలు వదులుకుంటాను. పెళ్లి కూడా నీ ఇష్టం వచ్చినట్టు చెయ్. మీ బావ అడిగిన పదికి సెటిల్ చేసేసుకుందాం. అపరంజిని నా కోడల్ని చెయ్‌రా' దీనంగా అంది శుభ.

'అక్కా! నీకు తమ్ముణ్ణి కనుక జాలిపడ్డావ్. కానీ బావగారికి జాలేది. ఆయన పది పైసలు కూడా తగ్గితే వూరుకోరు. అక్కా! నేను నీకు తమ్ముణ్ణి కావడం నా దురదృష్టం అనుకో. మా సంబంధం తప్పిపోవడం అదృష్టం అని బావగారు అనుకోవచ్చు. ఏం చేయను. ఏది నిజమో ఆయనతో నువ్వే చెప్పు' మోచేతిని నుదుటి మీద చేర్చి దీనంగా అన్నాడు గిరి.

'పదవే శుభా! ఇంకా ఇక్కడెందుకు. అక్కడ పాతిక లక్షల విజయవాడ సంబంధం కాదని, తమ్ముడో, రక్త సంబంధమో అంటూ నా ప్రాణం తీశావ్. సరదా తీరిందిగా... పద' అన్నాడు కోపంగా రఘు.

'అయ్యో! అన్నయ్యగారికి కోపం వచ్చిందండీ.. వెళ్లిపోతున్నారు. పోనీ ఆయన అడిగినట్టే, అన్నీ అమ్ముకుని ఇద్దామండీ.. చెప్పండీ.. వెళ్లొద్దని చెప్పండీ...' అంది హేమ.

'నేను నిస్సహాయుణ్ణి హేమా. నన్ను క్షమించు...' అన్నాడు గిరి.

'ఇలా జరుగుతుందని అనుకోలేదురా గిరీ! మీ బావ ఇంత కర్కోటకులు అనుకోలేదు. అపరంజికి మా కంటే మంచి సంబంధం కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను, వెళతాను' అంది శుభ.

'అక్కా... ఇంక నువ్వు నా ఇంటికి రావా? ఇదే చివరి చూపా? ఇక నాకు ఎవరూ లేరా..?' అన్నాడు బాధగా గిరి.

## చేదే.. ఉగాది...!

మానవుని- మనస్సులోని- చెడును,
ఛేదించేది "ఉగాది"...!
మానవునికి రుచులు కాదు,
అభిరుచులు ముఖ్యం
ఉగాది రుచులు ఆరు
మానవుని అభ్యున్నతిని అడ్డేవీ ఆరు
ఈర్ష్య, ద్వేషం, అసూయ, అహంకారం,
పగ, ప్రతీకారం,
విచ్ఛిన్నం... చేసేవి రుచులు
సుస్థిరం చేసేవి అభిరుచులు.

-అనంత ప్రభాకర్‌దత్తు

'శుభా... ఇంకా ఏమిటా గుసగుసలు? ఇక్కడే వుంటావా? అదేదో తేల్చుకో...' కారులోంచి కేకలు వేశాడు రఘు.

❖ ❖ ❖

'ఏమండోయ్ వదినగారు ఉత్తరం రాశారు...' చెప్పింది హేమ.

'ఏం రాసింది? మళ్లీ ఏ గొడవకి నాందిగా ఈ ఉత్తరం రాసిందో..' అన్నాడు గిరి.

'మీరే చదవండి..'

ప్రియమైన గిరీ!

ఈ ఉగాది పండగకి నువ్వు రమ్మని రాసిన ఉత్తరం అందింది. నేను రావడంలేదు. మీరే మా ఇంటికి రండి. మా కిరణ్, కోడలు వస్తారు. అపరంజికి, ఆమె భర్తకీ కూడా ఫోన్ చేశాను. వాళ్లు కూడా వస్తున్నారు. మనందరం ఈ ఉగాది మా ఇంట్లో జరుపుకోవాలని నా కోరిక. తప్పకుండా హేమని తీసుకుని రావాలి సుమా!

ప్రేమతో

అక్క

'ఏమిటీ ఇది మా అక్క రాసిన ఉత్తరమే!' నమ్మలేనట్టు అన్నాడు గిరి.

'అవునండీ, వదిన చాలా మారిపోయింది. ఎప్పుడూ ఆవిడ ఇలా వుంటే ఎంత బాగుండును' అంది హేమ.

'అదంతా బావ రఘు మంచితనం..' అన్నాడు గిరి.

'అంటే..?' అర్థం కాలేదు హేమకి.

'నేను బావతో అక్క మొండి పట్టుదల గురించి చెప్పాను కదా! అప్పుడు ఆయన ఒక ప్లాన్ వేశారు. అది ఫలించింది.'

'వివరంగా చెప్పండి.నాకేమీ అర్థం కాలేదు'

'అదంతా బావ చెబుతారు. విందువుగానిలే...'

'మా గిరి వచ్చాడు..' భర్తతో చెప్పింది శుభ.

'ఆ వస్తే.. ఏంటిట! ఎదురెళ్లి హారతివ్వాలా...' కసిరాడు రఘురాం.

'అంత కోపం ఏమిటండీ అర్థం లేకుండా. వాడు మనకంటే ఆరేళ్లు చిన్నవాడు. నాకంటూ వున్నది వాడొక్కడే. ఏడాది క్రితం జరిగిన విషయానికి మీరింకా ఇలా సీరియస్‌గా వుండటం బాగాలేదు. వాణ్ణి పలకరించండి.'

'బాగుంది. పెద్దవాణ్ణనే గౌరవం వుంటే, ఆయనగారే వచ్చి నన్ను పలకరించును. మీవాళ్ళకి అదంటే అర్థం తెలియదు పాపం.'

'మనింటికి పిలిచాను. వచ్చాడు. మనవే పలకరించాలి. కానీ మీరిలా...' అంటూండగానే గిరి, హేమ రఘురాం దగ్గరకి వచ్చారు.

'బావగారూ బాగున్నారా? ఈసారి ఇదేమిటం డోయ్ ఆంధ్రుల ఆనవాయితీ మార్చేశారు. బావమరిది ఇంటికి రావల్సింది మాని, బావగారింటికే పిలిపించుకున్నారు' అన్నాడు.

'ఆ.. నా పెద్దరికం ఎక్కడుంది. అంతా మీ అక్కదేగా! ఆవిణ్ణడుగు.. ప్రయాణం బాగా జరిగిందా? ఇన్నేళ్ళకి వచ్చావు. సంతోషం' అన్నాడు రఘు.

## భవాని నానీలు

అన్నింటినీ
దోచుకోగలరు
కానీ
కలల్ని మాత్రం దాచుకోగలం

ఏకాంతమంటే
భయంలేదు
ఎందుకంటే
నువ్వు తోడుంటావనే!

ముళ్ళపందిరి కింద
జీవితకాలం జీవనం
పెళ్ళంటే
ఇదా!?

ఒత్తిళ్ళు
నా అడుగులు
వీటి గుండెల్లో
అగ్నిపర్వతాలున్నాయి

రెప్పలు లేని చూపు
దేనికి
మనసులేని
మనుగడలా!

ముప్ఫై ఏళ్ళు
కలిసి బతికావు
మూడు నిమిషాలు
మనసు విప్పలేవు

—డా॥ సి. భవానీదేవి

'ఊరుకోండి. పెద్దరికం, పెత్తనం ఏమిటీ. మన మధ్య వుండాల్సింది ప్రేమా, అభిమానం.'

'ఆ విషయం నీకు ఇన్నేళ్ళకి తెలిసిందా?'

'అన్నయ్యగారూ! మా తప్పులేవైనా వుంటే క్షమించండి' హేమ వంగి రఘురాం పాదాలకు నమస్కరించింది.

'తప్పులు ఒకోసారి పెద్దవాళ్లమే చేస్తూంటాం. సరే.. సరే... ప్రయాణం చేసివచ్చారు. వెళ్లి కాఫీ, టిఫిన్ తీసుకోండి...' మాట మార్చాడు రఘు.

భోజనాలు చేసి పెద్దవాళ్లు స్థిమితంగా కబుర్లు చెప్పుకుంటూ వుండగా శుభ భర్తను అడిగింది.

'ఏమండీ, మీరు అంత డబ్బు మనిషని నాకు తెలియదు. మా తమ్ముణ్ణి ఆ రోజు కట్నం ఎందుకు అడిగారు?'

'ఏం ఇన్నాళ్ళూ నీకా సందేహం రాలేదా?'

'వచ్చింది. కానీ అడగటానికి భయం వేసింది. ఆ రోజు అంతగా బెదరగొట్టేశారు.'

'అంత కఠినంగా వుండకపోతే నా మాట లెక్కచేసే దానివి కాదు. మేనరికాలు, దగ్గర సంబంధాలు, రక్త సంబంధీకులు పెళ్లి చేసుకోవడం వలన పిల్లలకు పనిష్మెంట్ అవుతుంది. మా అమ్మ నీలాగే దగ్గిర సంబంధాలంటూ పట్టుబట్టి, వివాహాలు చేయించింది. అందుకు ఫలితంగా మా తమ్ముడి పిల్లలు డిజార్డర్. అలాగే మా చెల్లెలి పిల్లలూను. ఒకరికి ఆర్థరైటిస్ ప్రాబ్లమ్, మరొకరికి కేన్సర్. ఎంత ఖర్చుచేసినా అవి క్యూర్ అయే అవకాశం లేకుండా పోయింది. జీవిత కాలం తల్లిదండ్రులకు వేదన. అలాంటి పరిస్థితులు కొనితెచ్చుకోవడమే ఈ దగ్గిర సంబంధాల పెళ్లిళ్ల వలన. అందుకే నేను గిరిని కట్నం కావాలని అడిగాను. గిరి కట్నం ఇవ్వగలడు. కాని అపరంజి అలాటి పెళ్లికి ఎన్నడూ అంగీకరించదు. ఈ విషయం కన్న తల్లిదండ్రులకు తెలుసు. అయితే నువ్వు పెళ్లి జరగకపోతే సొంత తమ్ముడి ఇంటికి వెళ్లనని చెప్పావు. అతని మొహం చూడనన్నావ్. పైగా హేమకి ఇష్టంలేకనే ఈ పెళ్లికి ఆటంకం కలిగించిందని నింద వేశావు. హేమ ఎంత మంచిదో నీకు తెలుసు. అయినా ఆమె అణకువను ఆసరా తీసుకుని ఏదో ఒకటి సాధించేదానివి. వీటన్నిటికీ మందు నేను కట్నం కావాలని చెప్పడమే అనుకున్నాను. అలాగే అడిగాను. గిరి తన ఆశయానికి విరుద్ధంగా కట్నం ఇవ్వడని తెలిసే అడిగాను. అతను నిరాకరించాడు. నేను నా కోపం తగ్గనట్టు ప్రవర్తించాను. నువ్వే తమ్ముడికి దూరంకాలేక, మనసు మార్చుకున్నావ్. అదీ విషయం.'

'నా తప్పు తెలిసేట్టు చేశారు. మా అక్కా-తమ్ముళ్ల అనుబంధాన్ని నిలబెట్టారు' సజల నయనాలతో చెప్పింది శుభ.

'అయ్యో వదినా! పండగపూట కన్నీళ్లు పెట్టుకోవద్దు. మీరు మాత్రం ఏం తప్పు చేశారు. మేనకోడలు కోడలైతే బాగుంటుందనీ, అంతా దగ్గిరవుతామని భావించారు. మిమ్మల్ని మేం అర్థం చేసుకోగలం' అంది హేమ.

'హమ్మయ్య! ఇక శుభ ఎన్నడూ నా మాటకు ఎదురు చెప్పదు' అన్నాడు పరిహాసంగా రఘురాం.

'అవును. మీరు ఏం చెప్పినా న్యాయంగానూ, ప్రేమ పూర్వకంగానూ వుంటుంది' అంది శుభ.

'ఇదిగో గిరీ! ఇక ప్రతి ఉగాదికీ మీరిద్దరూ మా ఇంటికి రావాలి. నా మీద మీకు గౌరవం వుందని అనుకుంటే నా మాట పాటించాలి...' అన్నాడు రఘురాం.

'అలాగే బావగారూ! అయితే ఒక చిన్న సవరణ. తెలుగు సంవత్సరాదికి మేము వస్తాం. సంక్రాంతి పండగకి మీరిద్దరూ మా ఇంటికి రావాలి మరి' అన్నాడు గిరి.

'సవరణ అంటూ కండిషన్ జారీచేశావ్. అలాగే కానీ..' అన్నాడు రఘురాం.

ఉగాది పండగ ఆ ఇంట ఆనందోత్సాహాలను నింపింది. అనుబంధాలను పటిష్ఠం చేసింది. హ్యాపీ ఉగాది. ■

## మేలు

**భ**యపడకు మిత్రమా
"వ్యయ" ఉగాది వస్తోందని
కుప్పలు తెప్పలుగా
అసూయా ద్వేషాలు మోసాలు
నీ ఖాతాలో
దాచుకోవడం కన్నా
సమత మమత మానవతా పుష్పాలు
వ్యయమే మేలు సుమా
అందుకే స్వాగతించు
"వ్యయ"నామ వత్సరాన్ని!
శుభాశీస్సులందించమని అర్థించు!!

**-బద్ది నాగేశ్వరరావు**